# దేవో న జానాతి కుతో మనుష్యః

## శ్రీ కొంపెల్ల కామశాస్త్రి

"నావల్ల ఒక నిరపరాధిని జీవితం నాశన మైంది! నాయంత పాపి లేడు!" మామూలు ఆదివారపు పిచ్చాపాటిలో వెంకట్రావు కొంచెం పశ్చాత్తాపం కనబరుస్తూనే అన్నాడు. "కాని ఆసంఘటననుండి మూర్ఖ లోకం ఒక గుణపాఠం నేర్చుకోలేకపోతుందా?" అనే ధీమా, నన్ను ఓదారుస్తూ వచ్చింది. నిజంగా అది లోకం బుద్ధికిపట్టేట్టు పాఠాన్ని జెప్పగలిగియుంటే? నేనింత విచారించకపోదును. ఒక స్త్రీ జీవితం, సుఖం బలి అయినా, దానికి కారకుణ్ణి నేనయినా, విచారించేందుకుమారుగా గర్వించివుండేవాణ్ణి!- కాని సంఘమా నీతులు నేర్చుకోడం!... అసంభవం!" అన్నాడు నిరాశగా!

"ఆగాథ నేను వినవచ్చా?" అని అడిగాను.—"నహి శబ్దం వాడినోట్లోంచి రానీయకు భగవంతుడా. అ గాథ కనీసం "సంఘంలోని" నాకు "కాకపోయినా, వ్యక్తిగతంగా" నాకు "ఏవిధంగా మార్గదర్శకమవుతుందో చూడాలని ఉత్కంఠతో"—

"చెప్పుకోవడంవల్ల దుఃఖోపశమన మవుతుంది నిజమే కాని, సత్యం విని నమ్మే వాళ్ళుంటారా అనిపించి, నేనింతవరకూ యెవరికీ చెప్పలేదీ గాథ. విను; విని, నీ సానుభూతి సహితమయిన, నిష్పక్షపాత హృదయంయొక్క అభిప్రాయం చెప్పు. కొంతవరకేనా, నాకు విచారంతగ్గుతుంది!"

"నేనామెకళనే ప్రేమించాను. ఇంకే కోరికతోటీ, దృష్టితోటీ ఆమెను చూడలేదు.—ఇప్పుడదే పొరబాటుగా గ్రహించాను—నిజంగా నేనే—ఆమెను ప్రేమించివుంటే, ఈనాడు నేను విచారగ్రస్తుణ్ణి కావడానికే అవకాశంలేదు.— ఆమెపేరు కళ! ...నా మరదలు......

ఆమే, నేనూ ఒకేస్కూల్లో S. S. L. C. వరకూ చదివేము. స్కూలు చదువులో యెంతనేర్పరిగా వుండేవాళ్ళమో, ఇంటిదగ్గర, భరతనాట్యవిద్యలో కూడా అంతప్రశస్తి సంపాదించాము—నాట్యకళా ధురీణ ఆమెతండ్రి సునిశితశిక్షణక్రింద అప్పటికే స్కూలు anniversary ల్లోనూ Camp

fires లోనూ అనేకసార్లు మెడల్సు తీసుకున్నాం...పరీక్షఫలితాలు తెలిసాక, నేను ఓమాత్రంవిద్య చేతిలోవుంది గనక, ఇంక మామయింట్లోవుండ బుద్ధిపుట్టక, స్వతంత్ర జీవితం గడపడానికి నిశ్చయించుకొని, ఇంత వరకూ, తల్లీతండ్రి లేని నాకా లోటునుతీర్చి, ఎంతోగారాబంగా పెంచిన, మేనమామకీ, అత్తకీ కృతజ్ఞత తెలిపి, కళానిలయి, కళ దగ్గరకువచ్చి, సెలవుతీసుకొన్నాను. ఒక కళాదేవత, కళోపాసకి సాహచర్యం నాకు దూరమైపోతుందని విచారంతప్ప, ఇంకే విచారం వుంటుంది, నాకూ, నా చెల్లెలు లాగా చూసుకుంటూన్న కళని విడిచిపోతూంటే ? మానవ ప్రకృతియైన ఆ ఎడబాటునే ఆమెకూడా ఫీలయింది...

ఆరోజిప్పటికి 4 సంవత్సరాలవెనుక. ఈకాలంలోనే, ఆమె ఒక సిరసుడికిచ్చి పెళ్ళి చేయబడడం—(ఇంతకంటె మంచి వాడు దొరకలేదా ? అని నాకు సందేహం) —జరిగింది.

నేనొక నాట్యకళానిలయంలో జేరి, ఆసంస్థ తరఫున దేశంలో శాస్త్రీయమైన నాట్యప్రదర్శనాలు జరిపే "టూర్" లో వున్నాను. దానికి నేనే పెద్దని,—నా సహచారిణిగా నటించడానికొక పురుషుడే వుండే వాడు! స్త్రీలలో విద్యనేర్చుకోడానికే పర్మిషన్ దొరకదు, చాలామందికి. దొరికినా, ఆ నాట్యభంగిమలన్న "కూరగిన్నె పొయ్యిమీద పెట్టడంలోనూ, భర్తకు నెయ్యి వడ్డించడంలోనే చూపించుకోవాలిగాని,—ఇంకెందుకూ ఛస్తే ఉపయోగపడ్డానికి వీలుండదు—మరి వీళ్లు నాట్యం ప్రదర్శిస్తామంటే, తమభర్తలకి తలకొట్టేసినంత అవమానం కదూమరి ?—అంచేతే రానివ్వరు—

ఆదేశాటనంలో, ఆమె అత్తవారి ఊరికిదగ్గరగా ఓప్రదర్శనం ఏర్పాటుచెయ్యడానికి నిశ్చయించేము. దురదృష్టవశాత్తూ సహచారిణి—నటకునకు అస్వస్థత ప్రాప్తించింది. మళ్ళీ పూర్వపు సుదినాలు జ్ఞాపకం చేసుకుంటూ, ఒకసారి ఆ కళామూర్తి, కళతో నా నాట్యకళకి వన్నెపెట్టుకుందామనే నా ఆశయానికి మరింతదోహదమైంది. సాహసించి ఆమెను భర్తఅనుజ్ఞపొంది, నిర్ణీతదినానికి సన్నుకలుసుకోమని ఆహ్వానించాను—మనస్సేదో కీడించినా, నాకు ఆ ఆహ్వానంలో యేమీతప్పులేదనే గాఢనమ్మకముంది.

ఏదో చెప్పరాని అవస్థపడుతున్నాడు, ముందుసంగతి... తేరుకొని, మళ్ళీ ఉపక్రమించాడు.

"అదే నాకామె అంతిమదర్శనం—ఆశయం నెరవేరిందన్న సంతోషంతో నేనూ, మళ్ళీ అవకాశం లభించిందన్న మోదంలో ఆమె, వహ్వాఅనిపించే నాట్యం చేసామట! ప్రేక్షకులన్నారు. 4 సం॥ల పాటు అలవాటులేకపోయినా ఆమె నాట్య

శక్తిని ఆరిపోకుండా నిగూఢంగా యెలా దాచగలిగిందో?......కాని,

తర్వాతవిషయాలే హృద్బేధకాలు.

ఆమె ఇంటికివెళ్ళింది—భర్త అడ్మిషన్ ఇవ్వలేదు. "మీఆజ్ఞతీసుకునే వెళ్లానుగదండీ" అని ప్రాధేయపడింది—మళ్ళీ రానీయని ఉద్దేశ్యంతోటే అనుమతించాట్ట—తెలిసిందా, స్త్రీహృదయమో పురుషహృదయమో, నిగూఢంగా వుండేది?... ఆ సంగతి తెలిస్తే, ఆ యిల్లాలు బయటకి వచ్చియుండునా?...నీరసపు భర్తలకోసరం తమ కళాశక్తుల్ని చల్లార్చుకున్న యువతీలలామలజాబితాకు ఆమె పేరునుగూడా యెక్కించి వూరుకొనివుండేది!—అసలు నా దగ్గరనుండి ఉత్తరం వచ్చినప్పుడే, ఆమె సంగతి తెలిసిపోయిందిట ఆ డిస్కవర్ మహాశయుడికి!—ఇంత చులాగ్గా కనిపెట్టగల్గిన స్త్రీహృదయం-"దేవో నజానాతి"-అందమెందుకో?...ఒప్పును తప్పుగా వప్పుకొన్నాకరగకపోయిన భర్తనుచూసి ఆమె, ఒప్పును తప్పుగా వప్పుకోడమే తప్పని నిశ్చయించుకొంది! సమయంవస్తే, స్త్రీ తన వాగ్ధాటితో హృదయాల్లో దూసుకుపోయే విషయాల్ని వెలిబెడుతుంది. లోకాలు దగ్ధమయే మాపులు పరపగలదు—ఆపరిస్థితులు రానియ్యకుండా చూసుకోడంలోనే వుంది పురుషుని సాధువర్తననైపుణి—

తంతి : "ప్రభాత్"

ప్రభాత్ హేండ్‌లూమ్స్

చేమగ్గ బట్టలను తయారుచేయువారు

కరూర్ (ఎస్. ఐ. రైల్వే)

ఉత్తమతరగతికి చెందిన చేనేత తువ్వాళ్లు, దుప్పట్లు, గృహావసర వస్త్రాలు, దుస్తుల పరికరాలు అందమైన ఆకర్షణీయమైన డిజైన్లతో ఉత్పత్తిచేయువారు.

★

రంగు, నేత, గ్యారంటీ.

వర్తక విషయాలకు వ్రాయండి

PRABHAT HANDLOOMS — KARUR (S. I. R.)

ఆమె ఆఖరుసారిగా భర్తతో మాట్లాడింది! "ఇన్నాళ్ళూ మీకోసం నాకళని త్యాగంచేసుకున్నాను! ఈనాటికి నన్నపార్థంచేసుకొని మీరు నిష్ఠురంగా మాట్లాడుతున్నారు. మీరు బయటకు వెళ్ళగొట్టినా, నాహృదయం మరొకళ్ళని ప్రేమించలేదు! కాని, మీపవిత్రప్రేమసుధతో నిండిపోయి, ఆనందాన్ని అనుభవిస్తూన్న నాహృదయం యీనాటినుండి ఆప్రేమనే విషంగాయెంచి, బాధపడుతుంది! ఆబాధనైనా సహిస్తుంది గాని, ఆప్రేమబాధావహమైనా, మరచిపోలేదు!! ఆఖరుసారి చెప్తున్నాను. నేను నిర్మలను, నిర్దోషిణిని. ఈసంగతి మీరు నమ్మకపోయినా, నాకు యిప్పుడు ఫరవాలేదు! నేను ఋజువుచెయ్యదలచుకోలేదు!- ఉంటాను"—

రాత్రి 12 గంటలకు ఆమె గృహత్యాగంచేసింది, పిరికిగా ఆత్మహత్య మాత్రం చేసుకోలేదు ... చేసుకోననీ కూడా వ్రాసింది ఆమె వుత్తరంలో! అదే ఆమె అంతిమలేఖ!..."

"ఈ సాహసంతోటే ఎదురుతిరిగితే స్త్రీల కథమగతులెప్పటికీ వుండవు" అని అనగలిగానీ ఆశ్చర్యకరమయిన మానవ గాథ విని?

"ఇంతకీ కవి ఏవుద్దేశ్యంతో వ్రాసేడోగాని, నాకుమాత్రం యీ శ్లోకార్థం యిలా తోస్తోంది—"దేవోనజానాతి కుతో మనుష్యః!" అంటే స్త్రీచిత్తంలోని నిర్మలత్వాన్ని దేవుడే అర్థంచేసుకోలేడు. మనుష్యులెంత ?..." అని.

"ఇంత వ్యతిరేకార్థంలో శ్లోకభావ ప్రకటీకరణంచేసి చూపినప్పటికీ, నేనాశ్చర్యపోయాను—అయినా అది నిజం!!!

---

కాంత—ఇతన్ని పెళ్ళిచేసుకుని తీరతావని నేనెన్నడూ అనుకోలేదే సరళా!

సరళ—నేనుకూడా అనుకోలేదు. కాని అతని ప్రవర్తనఅంటే అసహ్యమే కాని అతని ఆదాయంచూస్తే ఆనందంగా వుంది.

**1946** వ సంవత్సరపు నూతన రకముల

# చీరలు

తయారై ఎక్కువగా అమ్మబడుచున్నవి.

★

నేడే మీకు కావలసిన నూతనకరకపు దుస్తులనుకొని ధరించి ఆనందించండి.

దొరకు చోటు:

మధురచేనేతగాండ్ల సహకార, ఉత్పత్తి & అమ్మకపు సంఘం లిమిటెడ్,
211, తూర్పు మార్కెట్ వీధి, మధుర.

**The Madura Weaver's Co-operative Production & Sale Society Ltd.**
211, East Marret St,, MADURA.